చుక్కల్లారా చూపుల్లారా ఎక్కడమ్మా... జాబిలీ...

మబ్బుల్లారా మంచుల్లారా తప్పుకోండే... దారికి...

వెళ్ళనివ్వరా వెన్నెలింటికి... విన్నవించరా వెండిమింటికి....

జో జో... లాలీ... జో జో... లాలీ... జో జో... లాలీ... జో జో... లాలీ...

మలిసంధ్య వేళాయే... చలిగాలి వేసువాయే...

మలిసంధ్య వేళాయే... చలిగాలి వేసువాయే...

నిదురమ్మ ఎటుబోతివే...

మునిమాపు వేళాయే... కనుపాప నిన్ను కోరే....

కునుకమ్మ ఇటు చేరవే...

తననన తానన తననన తానన....

నిదురమ్మ ఎటు బోతివే.... కునుకమ్మ ఇటు చేర:

గోధూళి వేళాయే... గూల్లన్ని కనులాయే...

గోధూళి వేళాయే... గూల్లన్ని కనులాయే...

గువ్వల రెక్కలపైనా రివ్వూరివ్వున రావే...

జోలపాడవా భేలకల్లకి వెల్లనివ్వరా వెన్నెలింటికి....

జో జో... లాలీ... జో జో... లాలీ... జో జో... లాలీ... జో జో... లాలీ...

పట్టుపరుపులేల పండువెన్నెలేల...

అమ్మఒడి చాలదా బజ్జోవె తల్లి...

పట్టుపరుపులేలనే.. పండువెన్నెలేలనే...

అమ్మఒడి చాలునే నిను చల్లంగ జోకొట్టునే...

www.telugulyrics.org

నారదాదులేల నాధబ్రంహలేల...

అమ్మ లాలి చాలదా బజ్జోవే తల్లి....

నారదాదులేలనే నాధబ్రంహలేలనే...

అమ్మ లాలి చాలునే నిన్ను కమ్మంగ లాలించునే...

చిన్ని చిన్ని కన్నుల్లో ఎన్ని వేల వెన్నెల్లో...

తీయనైన కలలెన్నో ఊయలూగు వేళల్లో....

అమ్మలాలా పైడి కొమ్మలాలా ఏడి ఏవయ్యాడు అంతులేడియ్యాలా...

కోటి తందనాలా ఆ నందలాలా....

గోవులాలా పిల్లంగోవులాలా గొల్లబామలాలా యాడనుంది అలనాటి

నందనాలా ఆనందలీలా....

జాడ చెప్పరా చిట్టితల్లికి...

వెళ్ళనివ్వరా వెన్నెలింటికీ...

జో జో... జోల... జో జో... లాలీ...

చుక్కల్లారా చూపుల్లారా ఎక్కడమ్మా... జాబిలీ...

మబ్బుల్లారా మంచుల్లారా తప్పుకొండే... దారికీ...

www.telugulyrics.org